
# అల్లరి
ALLARI



## కనుక్కోండి






కింది బొమ్మ సరైన నీడ ఏదో కనుక్కోండి.

## పెద్దల మాట



మనసు
ఆనందంగా ఉంటే..
తనువు ఆరోగ్యంగా
ఉంటుంది.
**- గౌతమ బుద్ధుడు**



## చెప్పుకోండి


- తోలు నలుపు! తింటే పులుపు!? **- చింతపండు**
- పైన చూస్తే పండు. తెరిచి చూస్తే బొచ్చు? **- పత్తికాయ**
- తెలిసేలా పూస్తుంది, తెలియకుండా కాస్తుంది? **- వేరుశెనగ కాయ**

**గోపాల్‌బంద్** కొన్నొద్దుల సంది ఆళ్ల ఊరి సంతల సామాన్లు అమ్ముడు షురూ జేసిండు. వారానికో ముల్లె గట్టుకొని వోయి అమ్మవట్టిండు. ఎప్పటి తీర్గనే ఆ వారం గూడ బెల్లం దీస్కపోయిండు. ఈపారి ఒక్క బెల్లం గడ్డనన్న అమ్ముడువోలేదు. ఈనె తీర్గనే.. ఇంకో ఆయినె బట్టల దుకుణం బెట్టిండు అదే సంతల. ఆయినె పనిగూడ గట్లనే ఉన్నది. ఒక్క గుడ్డముక్క గూడ అమ్ముడు వోలేదు. మాపటాల అయ్యేటాళ్లకు సంతల ఉన్నోళ్లందరు దుకుణాలను సదురుకొని ఇండ్లల్లకు వోయింద్రు. గోపాల్, బట్టలు అమ్మేటాయినె ఇద్దరే మిగిలింద్రు. ఆళ్ల సామాన్లు అమ్ముడు వోకపోయెటాళ్లకు ఇద్దరూ నారాజైంద్రు. ''అట్టిగ ఇండ్లకు వోయేదానికంటె.. మనిద్దరం మన సామాన్లు అదలు బదలు జేసుకుందాం!'' అంట అనుకున్నరు. ఆళ్ల సామాన్లు బదులాయించుకొని.. ఎవలిండ్లకు ఆళ్లు ఎన్కకు మర్రింద్రు. ఇండ్లల్లకు వోయి అదలు బదలు జేసుకున్న ముల్లెలిప్పి సూశెటాళ్లకు బెల్లంల బండలు, బట్టల ముల్లెల శింపురి బట్టలు గనిపిచ్చినయి. తెల్లారి సంతల మల్ల గలుసుకున్నరు ఇద్దరు. ఒకల తెలివిని ఒకలు మెచ్చుకుంట పడిపడి నవ్విండ్లు.


# దొండు దొండే!

**బెంగాలీ కథ**

... ✍ పత్తిపాక మోహన్



## దారి చూపండి



కింద ఉన్న జిరాఫీ.. చెట్టు కిందికి చేరే దారి చూపండి.

## మీకు తెలుసా?



బ్రిటిష్ రాజవంశీయులకు అంగరక్షకులుగా ఉండే సైనికులు ప్రత్యేకమైన యూనిఫాం ధరిస్తారు. దానిలో భాగంగా వారు ఎలుగుబంటి వెంట్రుకలతో చేసిన అడుగున్నర ఎత్తు ఉండే బేర్‌స్కిన్ టోపీని తప్పకుండా ధరించాల్సి ఉంటుంది. ఇందులో ఎవరికీ మినహాయింపు ఉండదు. కానీ, భారత సంతతికి చెందిన సిక్కు సైనికులు మాత్రం.. తమ సంప్రదాయ తలపాగా ధరిస్తే చాలు.

## పద్యం - భావం



**నరవరుఁడు నమ్మి తను నౌ**
**కరిలో నుంచునెడ వాని కార్యములందున్**
**సరిగా మెలంగ నేర్చిన**
**పురుషుడు లోకమునఁగీర్తి బొందు కుమారా!**

**తాత్పర్యం :** రాజు, యజమాని ఎవరినైనా నమ్మి, తనకు సేవకునిగా నియమించుకుంటే.. ఆ వ్యక్తి శ్రద్ధతో పనులను చేయాలి. అప్పుడే అతనికి కీర్తి లభిస్తుంది.